## 15. అదాన్ కు సంబంధించిన దుఆలు

**22. అజాన్ విన్నప్పుడు ముఅజ్జిన్ పలుకులనే మీరు కూడా పలుకవలెను. "హయ్య అలస్సలాహ్ - హయ్య అలల్ ఫలాహ్" అనునప్పుడు "లాహౌల వలాఖువ్వత ఇల్లా బిల్లాహ్" అని బదులివ్వాలి. (బుఖారీ, ముస్లిం).**[1]

అజాన్ విని ఈ క్రింది దుఆను పఠించాలి.

٢٣- يقول: «وَأَنَا أَشْهَدُ أَنْ لَا إِلٰـهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ، رَضِيتُ بِاللهِ رَبًّا، وَبِمُحَمَّدٍ رَسُولًا، وَبِالإِسْلَامِ دِينًا» يَقُولُ ذٰلِكَ عَقِبَ تَشَهُّدِ الْمُؤَذِّنِ.

**23. వఅనా అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్దహు లా షరీక లహూ, వ అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు, రదీతు బిల్లాహి రబ్బన్ వబి ముహమ్మదిన్ రసూలన్ వ బిల్ ఇస్లామి దీనా.**[2, 3]

అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడని, ఆయన ఒక్కడేనని

1. అల్ బుఖారీ 1/152 మరియు ముస్లిం 1/288.
2. ముస్లిం 1/290.
3. ఇబ్ను ఖుజైమహ్ 1/220.

ఆయనకు సాటి ఎవరూ లేరని మరియు ప్రవక్త ముహమ్మద్ (స) అల్లాహ్ దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను, అల్లాహ్ యే నా ప్రభువుగా, ముహమ్మద్ (స) అల్లాహ్ సందేశహరునిగా, ఇస్లాం నా ధర్మముగా ఇష్టపడ్డాను. (ముస్లిం).

తరువాత దరూద్ చదవాలి (ముస్లిం).

٢٤- يُصَلِّي عَلَى النَّبِيِّ ﷺ بَعْدَ فَرَاغِهِ مِنْ إِجَابَةِ الْمُؤَذِّنِ.

**24. అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్, వఅలాఅలి ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ, వఅలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదుమ్ మజీద్, అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్, వ అలా ఆలి ముహమ్మదిన్, కమా బారక్త అలా ఇబ్రాహీమ, వ అలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదుమ్ మజీద్.**[1]

ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు ముహమ్మద్ కుటుంబీకులపై శాంతిని కురిపించు ఎలాగైతే నీవు ఇబ్రాహీము మరియు ఇబ్రాహీము కుటుంబీకులపై శాంతిని కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు ముహమ్మద్ కుటుంబీకులపై శుభాలు కురిపించు. ఎలాగైతే నీవు ఇబ్రాహీము మరియు ఇబ్రాహీము కుటుంబీకులపై శుభాలు కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. (బుఖారీ).

٢٥- يَقُولُ: «اللَّهُمَّ رَبَّ هَٰذِهِ الدَّعْوَةِ التَّامَّةِ،
وَالصَّلَاةِ الْقَائِمَةِ، آتِ مُحَمَّدًا الْوَسِيلَةَ وَالْفَضِيلَةَ،

1. ముస్లిం 1/288.

وَابْعَثْهُ مَقَامًا مَحْمُودًا الَّذِي وَعَدْتَهُ، [إِنَّكَ لَا تُخْلِفُ المِيعَادَ]».

**25. అల్లాహుమ్మ రబ్బ హాదిహిద్ దావతిత్ తామ్మతి వస్సలాతిల్ ఖాఇమతి ఆతి ముహమ్మదనిల్ వసీలత వల్ ఫదీలత వబ్అస్హు మఖామమ్ మహ్మూద నిల్లదీ వ అత్తహు, (ఇన్నక లా తుఖ్లిఫుల్ మీఆద్).[1]**

ఈ సంపూర్ణ పిలుపునకు మరియు స్థాపించబడు నమాజునకు ప్రభువైన ఓ అల్లాహ్! ముహమ్మద్ గారికి వసీలా మరియు 'ఫజీలా' అనుగ్రహాన్ని మరియు ఆయనకు వాగ్దానము చేసిన ఔనత్యము గల ముకామే మహ్మూద్ ప్రసాదించుము (నిస్సందేహంగా నీవు నీ వాగ్దానాలకు భిన్నంగా వ్యవహరించవు) (బుఖారీ, బైహఖి 1-410)

**26. అజాన్ మరియు ఇఖామత్‌కు మధ్యలో తన కొరకు అల్లాహ్‌ను ప్రార్థించాలి. ఈ సమయంలో చేసిన ప్రార్థన స్వీకరించబడును (తిర్మిదీ, అబూదావూద్, అహ్మద్).[2]**

1. అల్ బుఖారీ 1/15 మరియు బ్రాకెట్‌లో ఉన్నది అల్ బైహఖి 1/410, మరియు దాని పరంపర హసన్ అని అల్లామ అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్ తుహ్ఫతుల్ అఖ్యార్ అను గ్రంథం పుట 38 లో అన్నారు.
2. అత్తిర్మిదీ, అబుదావూద్, అహ్మద్ మరియు చూడుము ఇర్వాఉల్ గలీల్ 1/262.